## నాపై దాడికి.. ఎమ్మెల్యేకు సంబంధం లేదు

- విలేకరుల సమావేశంలో వెల్లడించిన చిన్నాగౌడ్

ఎల్బీనగర్, నవంబర్ 4: కాంగ్రెస్ పార్టీలో చేరిన తనపై దాడి చేసిన విషయంలో ఎమ్మెల్యేకు, బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని చైతన్యపురి డివిజన్ నాయకుడు చిన్నా గౌడ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సమయంలో బీఆర్ఎస్ నాయకుడు సోంటి చంద్రశేఖర్‌రెడ్డి రావడంతో తనపై దాడికి వారే పాల్పడ్డారని భావించానని.. అయితే తన ఇంటికి వచ్చి చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించడంతో పాటు తనకు ఉన్న అనుబంధాన్ని తెలిపాడన్నారు. తనపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశానన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు సోంటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నా గౌడ్ తనకు 15 సంవత్సరాలుగా తెలుసని, బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా వేర్వేరు న్యాయకత్వాల్లో పని చేశామన్నారు. తమ మధ్య ఎలాంటి గొడవలు కానీ, దాడి చేసుకునేంత శత్రుత్వం లేదని అన్నారు. ఇరువురం కలిసి అందుకే విలేకరులతో మాట్లాడామన్నారు.

## బెల్టుషాపులపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

- 45 మద్యం బాటిల్స్ స్వాధీనం : ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టి.లక్ష్మణ్‌గౌడ్

హయత్‌నగర్, నవంబర్ 4: అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 45 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఘటన హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ అధికారుల అనుమతులు లేకుండా నిలువ చేసిన బెల్టు షాపులపై ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంజారాకాలనీ, ఆటోనగర్, పెద్దఅంబర్‌పేట, పసుమాముల, తొర్రూర్ ప్రాంతాల్లోని బెల్టు షాపులపై దాడులు నిర్వహించామని, రూ.8,910 విలువైన 45 మద్యం బాటిళ్లు, ఇద్దరు నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. తెలంగాణలో ఇతర రాష్ట్రాలకు చెందిన సుంకం చెల్లించని మద్యం సీసాలు, నకిలీ మద్యం ఉన్నట్లుగా దృష్టికి వస్తే మీకున్న సాంకేతిక పరిజ్ఞానంతో వెరిట్ ఆఫ్ సహాయంతో పరిశీలించి స్థానిక ఎక్సైజ్ పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు. శుభాకార్యాల్లో మద్యం పెట్టదలుచుకున్న నిర్వాహకులు విధిగా ఎక్సైజ్ పరిమిషన్ తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఫంక్షన్ హాల్ నిర్వాహకుడితోపాటు ఈవెంట్ జరుపుతున్న వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐ హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'పిల్లల కోసం' ప్రత్యేక శిక్షణ

హయత్‌నగర్, నవంబర్ 4: కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ 1, 2, 3 యూనిట్ల ఆధ్వర్యంలో వలంటీర్లకు 'పిల్లల కోసం' అనే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ అధ్యక్షత వహించగా ప్రత్యేక శిక్షకులు, పాఠశాల విద్యాధికులు అభిజిత్, రోమిల్లా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించుటకు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు మంచి అవకాశమని, తాము చదువుకుంటూనే సామాజిక సేవలో భాగంగా పాఠశాల విద్యార్థులను ఆంగ్ల భాషలో పట్టు సాధించేలా తోడ్పాడాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ.. అవకాశం కల్పించిన కళాశాల విద్య కమిషనర్ వాకాటి కరుణ, కోఆర్డినేటర్ డాక్టర్ తిరువెంగళచారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాకేశ్ భవాని, డాక్టర్ జాహిదాబేగం, డాక్టర్ ఉపేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పద్మశాలి దసరామేళా

మన్సూరాబాద్, నవంబర్ 4: పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం 21వ పద్మశాలి దసరామేళాను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్ నేత, దసరామేళా చైర్మన్ కౌకుంట్ల రవితేజ తెలిపారు. ఎల్బీనగర్, ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో ఆదివారం ఉదయం 10 గంటలకు దసరామేళా ప్రారంభమవుతుందని తెలిపారు. దసరామేళాకు ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి పరికిపండ్ల నరహరి, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి హాజరవుతారని తెలిపారు. పద్మశాలి కులబాంధవులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రఘురాంనేత, గుర్రం శ్రావణ్, గుర్రం విశ్వేశర్, తలాటి రమేశ్, జెల్లా సూర్యకాంత్, కొత్త జగన్, జెల్లా జగన్నాథం, చెరిపల్లి ప్రభాకర్, పొట్ట బత్తిని నాగేశ్, కుంట్ల ఆంజనేయులు, రావిరాల సంధ్యారాణి, చిక్క భారతమ్మ, గర్దాసు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి

## మీ సేవకుడిగా పనిచేస్తా

- బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి..
- ప్రజలే నాబలం.. బలగం
- రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- ఎన్నికల ప్రచారంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



కొత్తపేట డివిజన్ శ్రీశంకర్ కాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ జోన్‌బృందం, నవంబర్ 4: అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నానని, ఓటు వేసి ఆశీర్వదించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం కొత్తపేట డివిజన్ శ్రీశంకర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీవాసులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసి నిరంతరం ప్రజల మధ్యలో ఉండి సేవలు అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నంబర్‌వన్‌గా ఉందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలతో పనులు చేపట్టామన్నారు. వ్యూహాత్మక రహదారుల నిర్మాణం ద్వారా ఎల్బీనగర్‌లో ట్రాఫిక్ చిక్కులకు పూర్తిగా చెక్ పెట్టామన్నారు. ప్రజలంతా అభివృద్ధి మద్దతుగా నిలిచి బీఆర్ఎస్‌కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, ఉదయ్ గౌడ్, మహేశ్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడ్డిఅన్నారం డివిజన్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ రమేశ్ ముదిరాజ్, గండి సన్నీ యాదవ్, అనిత తదితరులు పాల్గొన్నారు.
- చైతన్యపురి డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యూ ఇందిరానగర్, దుర్గానగర్, వికాస్‌నగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు పవన్, గట్టు శ్రీనివాస్, రమణారెడ్డి, సంగీత తదితరులు పాల్గొన్నారు.
- బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, యువజన నాయకుడు బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌చారి, వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వేలాది కోట్లతో ఎల్బీ నగర్‌ను అభివృద్ధి చేశా..

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో వేలాది కోట్లతో ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని దేశానికే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి సాయినగర్ కాలనీలో ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గవ్వ శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జీఓ నం.118ని తీసుకువచ్చి సంవత్సరాల తరబడిగా ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమ కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు



హాజరైన ప్రజలు, కాలనీవాసులు

గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, నాయకులు అనంతుల రాజిరెడ్డి, సతీశ్‌యాదవ్, కృష్ణారెడ్డి, సుర్వి రాజుగౌడ్, మధుసూదన్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

- బీఆర్ఎస్ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో వీకర్‌సెక్షన్‌కాలనీ, హిమపురి కాలనీ, బాల్‌రెడ్డినగర్, చండీశ్వర్‌కాలనీ, శైలజాపురి కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి హాజరై కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జిలు పురుషోత్తంరెడ్డి, అరవింద్ రెడ్డి, నాయకులు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, పోచబోయిన జగదీశ్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్ర యాదగిరి, గుంటకండ్ల రాజశేఖర్‌రెడ్డి, నర్రి వెంకన్నకురుమ, ఏలుకొండ రాంకోటి, సీహెచ్.బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

### బడుగు, బలహీనవర్గాల మద్దతు బీఆర్ఎస్‌కే

**లింగోజిగూడలో బీసీల ఆత్మీయ సమ్మేళనం**

ఎల్బీనగర్ నియోజకవర్గం బడుగు, బలహీనవర్గాల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనని తెలంగాణ బీసీ సంఘాల జేఏపీ చైర్మన్, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ తెలిపారు. శనివారం లింగోజిగూడలో జరిగిన బీసీల ఆత్మీయ సమ్మేళనంలో ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి బీసీ సంఘాల మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని డివిజన్లలో బీసీలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. బీసీల పేరుతో ప్రజా క్షేత్రంలోకి వస్తున్న నాయకులకు నియోజకవర్గం సరిహద్దులు, సమస్యలు కూడా తెలియవన్నారు. బీసీల సమస్యలపై, బీసీ అభ్యున్నతి కోసం పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి, బీఆర్ఎస్ పార్టీకి అందరూ మద్దతు ఇవ్వాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 118 జీవో ద్వారా ప్రజల ఇండ్ల రిజిస్ట్రేషన్ సమస్యలు తీర్చడంతో పాటు టిమ్స్ ఆస్పత్రిని నిర్మాణం చేయడం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్న నాయకుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎన్నో ఏండ్లుగా బీసీల గణన చేయమని కోరితే పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం బీసీని ముఖ్యమంత్రిని చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందికంటి చంద్రశేఖర్, కందికంటి శ్రీధర్ గౌడ్, నర్రా శ్రీనివాస్ కురుమ, పార్వతీ గౌడ్, మేడారం బాలకృష్ణ, పార్శపు శ్రీధర్, కాశీనాథ్ గౌడ్, పద్మావతి, లక్ష్మీ ప్రసన్న, వాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపే లక్ష్యమని బీఆర్ఎస్ యువజన విభాగం చంపాపేట డివిజన్ అధ్యక్షుడు డేరంగుల శ్రీనాథ్ తెలిపారు. శనివారం సూర్యనగర్, ఉదయ్‌నగర్, పద్మానగర్ న్యూపద్మానగర్, సాయిరాంనగర్, శిఖర ఎన్‌క్లేవ్, కటికోనికుంట నేతాజీకాలనీల్లో బీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో యూత్‌వింగ్ నాయకులు శివ, మణి, సాయి, మల్లేశ్, శ్రీరాం, కిట్టు, అంజల్, అరవింద్, రాజు, తేజస్, మోహన్, తరుణ్ తదితరులు పాల్గొ



### గడపగడపకు బొట్టు.. బీఆర్ఎస్‌కు ఓటు

హయత్‌నగర్, నవంబర్ 4: సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా సీనియర్ నాయకులు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ పద్మావతి కాలనీలోని దుర్గా పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడప గడపకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు జ్యోతిరెడ్డి, బత్తుల మహేశ్ గౌడ్, అమర్‌నాథ్‌గౌడ్, కొండ చంద్రశేఖర్, అజయ్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



వికాస్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి తదితరులు



బీసీల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికేనంటూ నినాదాలు చేస్తున్న తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశ్, తదితరులు



మన్సూరాబాద్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి తదితరులు